## June 2019

## సాగులో సందేహాలను నివృత్తి చేసుకోండి

రేణిగుంట: వ్యవసాయ సాగు పద్ధతుల్లో వచ్చే సందేహాలను రైతులు ఫోన్-ఇన్ లైవ్ కార్యక్రమం ద్వారా నివృత్తి చేసుకోవాలని కరకంబాడి రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు తెలిపారు. గత 25 ఏళ్లుగా రాస్ కేవీకే ముఖ్యంగా గ్రామీణ రైతులకు అన్ని రకాల సహాయ, సహకారాలను అందిస్తోందన్నారు. రైతులకు మరింత చేరువ కావడంలో భాగంగా ఫోన్-ఇన్ లైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. ప్రతి నెల రెండు, నాలుగో సోమవారాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నేరుగా ఫోన్ చేసే రైతుల సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. ఫోన్ చేయదలచుకున్న రైతులు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్య 7981070420 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## వృత్తి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**కరకంబాడి (రేణిగుంట), న్యూస్‌టుడే:** రాస్ కేవీకే, హైదరాబాద్‌కు చెందిన మేనేజ్ సంస్థ సంయుక్త సహకారంతో వ్యవసాయం, అనుబంధ రంగాల్లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన అభ్యర్థులు స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోవాలని రాస్ కేవీకే హెడ్ డాక్టర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 60 రోజులు పాటు అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ వృత్తి శిక్షణ కార్యక్రమాన్ని జులైలో ప్రారంభిస్తామని, ఈ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడులు



మామిడిలో నిర్వహించిన క్షేత్ర దినోత్సవంలో భాగంగా రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

చిన్నగొట్టిగల్లు(భాకరాపేట), న్యూస్‌టుడే : మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. బుధవారం చిన్నగొట్టిగల్లు మండలం, దిగువపల్లె గ్రామం, కమ్మపల్లిలో మామిడిలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిక్రా శాస్త్రవేత్త ఆనందరాజ్ ... పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 15/19

## సహజ వనరులను సంరక్షించుకోవాలి




సహజ వనరుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న సుధాకర్

భాకరాపేట, జూన్ 4: సహజ వనరులను సంరక్షించుకోవాలని రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ సూచించారు. చిన్నగొట్టిగల్లు మండలం దిట్టేచెర్లలో రాస్ కేవీకే ఆధ్వర్యంలో నిక్రా ప్రాజెక్టు సహకారంతో చేపడుతున్న సహజ వనరుల నిర్వహణ, రీచార్జ్ బోర్‌వెల్స్, చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ మల్చింగ్‌పై అవగాహన కల్పించారు. పశుగ్రాసం ఫీడ్, సీడ్ బ్యాంకుల పనితీరును వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, రామ్‌కుమార్, నిక్రా శాస్త్రవేత్త ఆనందరాజ్ పాల్గొన్నారు.

## రాస్‌లో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం



రేణిగుంట, జూన్ 24: రేణిగుంట మండలం కరకంబాడి వద్ద ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ రంగంపై రైతులతో ఫోన్ ఇన్‌లైవ్ కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు సోమవారం నిర్వహించారు. ఏర్పేడు, వడమాలపేట, రేణిగుంట మండలం, ఎంఆర్ పల్లి, ... తదితర ప్రాంతాల రైతులు ఫోన్ చేసి పంటలపై సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ... శాస్త్రవేత్తలు సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, శ్రీలత, సుధాకర్, దివ్య, రాముకుమార్, సోమశేఖర్ బాబు పాల్గొన్నారు.

## సాగు విధానాలపై అవగాహన




ప్రసంగిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

రేణిగుంట : కరకంబాడి పంచాయతీ వనస్థలిలో వున్న రాస్‌కేవీకేను మంగళవారం వైఎస్సార్ జిల్లా మైదుకూరుకు చెందిన 40 మంది రైతులు సందర్శించారు. ఆత్మబ్లాక్ సౌజన్యంతో వారు ఇక్కడకు చేరుకుని కేవీకే ప్రదర్శన క్షేత్రాలను సందర్శించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలు వారితో సమావేశమై వ్యవసాయ సాగులో పాటించాల్సిన మెళకువలు, పంట యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. నేలల సారవంతానికి భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చిరు ధాన్యాల ప్రాముఖ్యతను పంట సాగు విధానాలను వారికి వివరించారు. పట్టుపురుగులు, పుట్టగొడుగుల, ఔషధ మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్తలు సుధాకర్, శ్రీలత, పద్మజ, రాముకుమార్, వెంకటేశ్, ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





సాక్షి చిత్తూరు 1/29

# భూసార పత్రాల పంపిణీ



రైతులుకు పత్రాలను అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

భాకరాపేట : రైతులకు భూసార పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. ఆయన శనివారం చిట్టేచెర్ల పంచాయతీలో భూసార పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 25 రోజుల క్రితం కేవీకే శాస్త్రవేత్తలు మండలంలోని పలు గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరించారని తెలిపారు. పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా రైతులకు పత్రాలు అందజేసి భూమికి అందించాల్సిన పోషకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సోమశేఖర్‌బాబు, నిక్రా ప్రాజెక్టు మేనేజర్ ఆనంద్‌రాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌సాయిలర్‌తో తేమ శాతం పెంపు



సబ్‌సాయిలర్‌పై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసులు

భాకరాపేట, జూన్ 26 : సబ్‌సాయిలర్‌తో దున్నడం వలన భూమిలో తేమ శాతం పెరుగుతుందని రాస్ కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. చిట్టేచెర్ల పంచాయతీలో బుధవారం ఆయన సబ్‌సాయిలర్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌సాయిలర్‌తో దున్నడం వలన లోతు సాళ్లు ఏర్పడి వర్షపునీరు వాటిలో ఇంకి భూమిలో తేమ శాతం పెరిగి, ఎక్కువ రోజులు తేమ నిల్వ ఉంటుందన్నారు. దీనివలన కొద్ది రోజులు వర్షం లేకపోయినా పంట బెట్టకు తట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆనందరాజ్, రైతులు పాల్గొన్నారు.

# పట్టు గూళ్లతో కళాకృతులు



శిక్షణలో మాట్లాడుతున్న పట్టుపరిశ్రమశాఖ అధికారి పద్మజ

[illegible]

# వ్యాపారవేత్తలుగా మహిళల రాణింపు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: [illegible]





# పట్టు కళ... లాభాలు మిలమిల



[illegible]

# కేవీకేలో తమిళనాడు రైతుల పరిశీలన



రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో తమిళనాడు రైతులు

రేణిగుంట, జూన్ 19: రేణిగుంట మండలం ఆంజనేయపురం వద్దనున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని తమిళనాడుకు చెందిన ఆత్మ రైతు విజ్ఞాన యాత్ర బృందం బుధవారం సందర్శించింది. రాస్‌లో రైతుల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు వివరించారు. భూసార పరీక్ష ప్రాముఖ్యం, నీటిసంరక్షణ పద్ధతులను వివరించారు. రాస్‌లోని వివిధ క్షేత్రాలను తమిళనాడు రైతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు పద్మజ, సుధాకర్, దివ్య రామకుమార్, సోమశేఖర్‌బాబు, వెంకటేష్, ఆత్మ అధికారి సహదేవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 20 June 2019 https://epaper.andhrajyothy.com/c/40562527

మేలైన విత్తనాల ఎంపికతో

# అధిక దిగుబడులు

అగరం(నింద్ర), న్యూస్‌టుడే: గోరు చిక్కుడు సాగులో మేలైన విత్తనాల ఎంపికతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధ్యమని తిరుపతికి చెందిన రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని అగరంలో శనివారం రైతులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాల గురించి రైతులకు వివరించారు. కొత్త విత్తనాల ఎంపికతో ఎకరాకు మూడు నెలల కాల వ్యవధిలో మూడు నుంచి నాలుగు టన్నుల గోరు చిక్కుడు దిగుబడిని సాధించ వచ్చన్నారు. కార్యక్రమంలో నింద్ర మండల వ్యవసాయాధికారిణి యామిని, వ్యవసాయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



విత్తనాలు రైతులకు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త సుధాకర్, ఏవో యామిని